




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 16 ఆగస్టు 2025 - పేజీలు 8


# స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాటం చేసిన గుంటూరు





- విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు ఇచ్చిన ప్రభుత్వం
- ప్రజాసంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి : ప్రభుత్వం
- గుంటూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రజా ప్రతినిధులు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

మహనీయుని స్ఫూర్తితో మార్పు మన నుండే మొదలుకావాలని రాష్ట్ర మానవ వనరులు. ఐటి, ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. శుక్రవారం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర మానవ వనరులు. ఐటి, ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ "జాతీయ పతాకావిష్కరణ" చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, ఐజీ సర్వశ్రేష్టి త్రిపాఠి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాదు, **మిగతా 3వ పేజీలో**















## మహనీయుల త్యాగాల ఫలాన్ని కాపాడుకోవాలి: చీఫ్ విప్ జీవీ

- అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ప్రస్థానం: జీవీ
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- వినుకొండలో వెయ్యి అడుగుల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలంగా వచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందనీ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినుకొండలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య పాల్గొని ప్రసంగించారు. నాటి మహెూద్యమ స్ఫూర్తిని గుర్తుచేసే ఆగస్టు -15 వేడుకలు ఏడాది మొత్తం ప్రగతి ప్రయాణం ప్రేరణకు మూలంగా పేర్కొన్నారు. ఆ విలువల్ని కాపాడుకుంటూ అభివృద్ధి, సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, కూట మి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. వినుకొండలో 79వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని తన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు వంటి ఎంతోమంది మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని కొనియాడారు. వారి పోరాటం స్వేచ్ఛ ఇచ్చిందని, ఆ స్వేచ్ఛను కాపాడుతూ అభివృద్ధి పథంలో నడవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించి పేదల ఉన్నతికి బాటలు వేశారన్నారు. గత వైసీపీ దుర్మార్గపు పాలనలో అరాచకాలు తప్ప రాజ్యాంగ విలువల్లేవని, రాజ్యాంగ విలువలు తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారని మండిపడ్డారు. ఆ దుస్థితి మార్చుతూ స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని, ఒక్కో కుటుంబం తలసరి ఆదాయం రూ.55 లక్షలు ఉండాలనే గొప్ప సంకల్పంతో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలనకు బాటలు వేస్తున్నామని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ గెలుపు ప్రజాస్వామ్యం సాధించిన విజయంగా **మిగతా 3వ పేజీలో**

# సాయి ఆదిత్య స్కూల్లో ఘనంగా 79వ పంద్రాగస్టు వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** స్థానిక రింగ్ రోడ్లోని "సాయి ఆదిత్య స్కూల్" నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ డైరెక్టర్ మోదెపల్లి రవీంద్ర బాబు జెండా ఎగురవేసి జెండావందనం చేశారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ దేశనాయకుల వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ఉపన్యాసాలతో అలరించారు తరువాత విద్యార్థులందరికి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్స్ మోదేపల్లి రవీంద్రబాబు, సూరె రామ్మోహన్ రావు, ప్రిన్సిపాల్ శ్రీమతి సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, ఇన్చార్జ్ సుబ్బారాయుడు, కృష్ణారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారందరిని స్మరించుకుంటూ మనందరం ఈరోజు జాతీయ జెండా ఎగురవేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు సీనియర్ నాయకులు కిడాంబి దేవరాజన్, నేరెళ్ల మాధవరావు, యడ్లపాటి స్వరూపరాణి, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్ పల్నాడు జిల్లా ఇన్చార్జి కొక్కెర శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, బైరిశెట్టి మల్లికార్జున, టీవీ రావు, జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శులు, తోట శ్రీనివాసరావు, దేసు సత్యనారాయణ, బజరంగ్ రామకృష్ణ, జిల్లా పదాధికారులు మంత్రి సుగుణ, విమలాదేవి, మేరీ సరోజిని, సాదు రామకృష్ణ నారాయణరెడ్డి, నారదాసు వీరమణి, చరక కుమార్ గౌడ్, వైవి సుబ్బారావు, దారా అంబేద్కర్, అప్పిశెట్టి రంగా, పాండురంగ విటల్, రవిశంకర్, డాక్టర్ రాధామాధవి, బీజేపీ, అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# ఎంతోమంది వీరుల త్యాగఫలం మనము జరుపుకుంటున్న స్వాతంత్ర్య సంబరం




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఎంతోమంది వీరుల త్యాగఫలం నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర్య సంబరమని రోటరీ క్లబ్ గుంటూరు మాజీ అధ్యక్షులు నల్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులోని జన చైతన్య సమితి కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ జెండాను సాంబశివరావు ఆవిష్కరించి మాట్లాడుతూ భరతమాత చేతిలో సగర్వంగా రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయటం తన అదృష్టమన్నారు. పెదకూరపాడు లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు శీలమనేని సాంబశివరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ రఫీ, మునగోటి శ్రీనివాసరావు, షేక్ షబ్బీర్, గోగులపాటి కామేశ్వరరావు, మన్నవ వెంకటరావు, గోగు లపాటి శ్రీనివాసరావు, బెజ్జం నాగేశ్వరరావు, షేక్ సుభాని, షేక్ లియాకత్ ఆలీ, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జిల్లాలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం & మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనంతో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. పోలీసు, ఎన్సీసీ దళాల గౌరవ వందనం స్వీకరించిన పిదప జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాస రావులతో కలిసి ఆహ్వానితులకు అభివాదం తెలుపుతూ ప్రత్యేక వాహనంలో పరేడ్ గ్రౌండ్స్ కలయ తిరిగారు. పరేడ్ గ్రౌండ్స్ పరిశీలన తర్వాత వేదిక మీద నుంచి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. జిల్లా నుంచి స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న పుల్లరి హనుమంతును స్మరించుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వేడుకలకు హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రసంగాన్ని ముగించారు దేశభక్తి గీతాలకు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనను వీక్షించారు. అనంతరం ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్తమ శకటాలు, ఉత్తమ స్టాళ్లు, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. 61 మంది జిల్లా స్థాయి అధికారులు, 111 మంది రెవెన్యూ అధికారులు, 47 మంది పోలీస్, 6 మున్సిపల్ అధికారులు, 357 మంది ఉద్యోగులు, ఎన్జీవోస్ 16 మొత్తం 598 మంది మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు. చివరిగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి తిరిగి జాతీయ గీతంతో వేడుకలకు ముగింపు పలికారు ఈ వేడుకలలో నరసరావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, డి.సి.సి.బి చైర్మన్ మక్కెన మల్లి కార్జున రావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, జిల్లా స్థాయి అధికారులు, ఇతర ప్రజా ప్రతినిథులు, పాత్రికేయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు మరియు సాధారణ ప్రజానీకం పాల్గొన్నారు. వంద రోజుల ప్రణాళికతో జిల్లాను అభివృద్ధి బాట పట్టించామని, జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, మరియు జిల్లా అధికారులకు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ఒంగోలు లో జరుగుతాయని సిపిఐ సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు తెలిపారు. రాష్ట్ర మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా చెన్నకేశవరావు మాట్లాడుతూ ముఖ్యంగా ఆగస్టు 23వ తేదీ ఒంగోలు పట్టణంలో సాయంత్రం మూడు గంటలకు నెల్లూరు బస్టాండు మున్సిపల్ గ్రౌండ్ వద్ద నుండి మహాప్రదర్శన జరుగుతుంది. అనంతరం అద్దంకి బస్టాండు, కొత్త మార్కెట్ మైదానంలో గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెన్నకేశవరావు తెలిపారు. సభాధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ముఖ్య అతిథులుగా, మాజీ ఎంపీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనిజ, సిపిఐ ఏపీ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జేవి సత్యనారాయణమూర్తి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పాల్గొంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వందలాదిమంది కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాసు, సిపిఐ నాయకులు ఆర్ శేషయ్య, డిఆర్ మస్తాన్, ఈ సి రెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలాన్ని కాపాడుకోవాలి : చీఫ్ విప్ జీవీ

- అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ప్రస్థానం: జీవీ ఆంజనేయులు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- వినుకొండలో వెయ్యి అడుగుల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన





**వినుకొండ మేజర్ న్యూస్ :** ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలంగా వచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నాటి మహోద్యమ స్ఫూర్తిని గుర్తుచేసే ఆగస్టు – 15 వేడుకలు ఏడాది మొత్తం ప్రగతి ప్రయాణం ప్రేరణకు మూలంగా పేర్కొన్నారు. ఆ విలువల్ని కాపాడుకుంటూ అభివృద్ధి, సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, కూట మి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. వినుకొండలో 79వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని తన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు వంటి ఎంతోమంది మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని కొనియాడారు. వారి పోరాటం స్వేచ్ఛ ఇచ్చిందని, ఆ స్వేచ్ఛను కాపాడుతూ అభివృద్ధి పథంలో నడవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సీఎం చంద్రబాబు రాష్ట్రా న్ని ఆర్థిక, విద్య, ఆరోగ్య, సాంకేతిక రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపేలా ముందుకెళ్తున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా పింఛన్లు, విద్యార్థులకు తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించి పేదల ఉన్నతికి బాటలు వేశారన్నారు. గత వైసీపీ దుర్మార్గపు పాలనలో అరాచకాలు తప్ప రాజ్యాంగ విలువల్లేవని, రాజ్యాంగ విలువలు తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారని మండిపడ్డారు. ఆ దుస్థితి మార్చుతూ స్వర్ణాంధ్రప్రదేశ్–2047 లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని, ఒక్కో కుటుంబం తలసరి ఆదాయం రూ. 55 లక్షలు ఉండాలనే గొప్ప సంకల్పంతో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలనకు బాటలు వేస్తున్నామని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ గెలుపు ప్రజాస్వామ్యం సాధించిన విజయంగా అభివర్ణించారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ప్రజాస్వామ్యం కొనసాగుతుందని, రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడతామని పేర్కొన్నారు.

**వెయ్యి అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన...**

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వినుకొండలో నిర్వహించిన హర్‌ఘర్ తిరంగ ర్యాలీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. నరసరావుపేట రోడ్డులోని తహసీల్దార్ కార్యాలయం నుంచి శివయ్య స్తూపం సెంటర్ వరకు 1000అడుగుల భారీ జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆ ప్రదర్శనను చీఫ్ విప్ జీవీ జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ జెండా చేత పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొని దేశభక్తిని చాటారు. దేశ నాయకుల త్యాగాలు, భారత సంస్కృతిని తెలియజేసేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నరసరావుపేట మేజర్ న్యూస్ : స్థానిక కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జిల్లాలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం%డ%మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనంతో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. పోలీసు, ఎన్సీసీ దళాల గౌరవ వందనం స్వీకరించిన పిదప జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాస రావులతో కలిసి ఆహ్వానితులకు అభివాదం తెలుపుతూ ప్రత్యేక వాహనంలో పరేడ్ గ్రౌండ్స్ కలయ తిరిగారు. పరేడ్ గ్రౌండ్స్ పరిశీలన తర్వాత వేదిక మీద నుంచి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. జిల్లా నుంచి స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న పుల్లరి హనుమంతును స్మరించుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. శాఖల వారీగా అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వేడుకలకు హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రసంగాన్ని ముగించారు.

అనంతరం ప్రత్యేకంగా ఆహ్వానించిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. వ్యవసాయ అనుబంధ శాఖలు, డ్వామా, ఏపీఎస్ ఆర్టీసీ, గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యా శాఖ,





పంచాయతీ రాజ్ శాఖ, పౌర సరఫరాల శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, గృహ నిర్మాణ సంస్థ, వైద్య, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, అటవీ శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. దేశభక్తి గీతాలకు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనను వీక్షించారు. అనంతరం ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్తమ శకటాలు, ఉత్తమ స్టాల్స్, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. 61 మంది జిల్లా స్థాయి అధికారులు,111 మంది రెవెన్యూ అధికారులు,47 మంది పోలీస్, 6 మున్సిపల్ అధికారులు, 357 మంది ఉద్యోగులు, ఎన్జీవోస్ 16 మొత్తం 598 మంది మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు.

చివరిగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్లను పరిశీలించి తిరిగి జాతీయ గీతంతో వేడుకలకు ముగింపు పలికారు.

ఈ వేడుకలలో నరసరావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు,డి.సి.సి.బి చైర్మన్ మక్కెన మల్లి కార్జున రావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, జిల్లా స్థాయి అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు మరియు సాధారణ ప్రజానీకం పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళికతో జిల్లాను అభివృద్ధి బాట పట్టించామని, జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, మరియు జిల్లా అధికారులకు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్వాతంత్ర సంగ్రామంలో పోరాటం చేసిన గుంటూరు

(మొదటి పేజీ తరువాయి)

నగరపాలక సంస్థ మేయరు కోవెలమూడి రవీంద్ర, శాసన సభ్యులు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, దూళిపాళ్ళ నరేంద్రకుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవతేజ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ,రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ డా. ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చెర్మన్ మన్నవ మోహన కృష్ణా, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చైర్మన్ దేగల ప్రభాకర్, రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లిఖార్జున, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేష్ పోలీస్ పేరేడ్ ను పరిశీలించి, పోలీస్ , ఎన్ సి సి దళాలు, ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటీర్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ. జాతిపిత మహాత్మా గాంధీ . అహింస, సత్యం, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలతో స్వాతంత్ర్యం సాధించారు. స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో తెలుగు నేల కు ప్రత్యేక చరిత్ర ఉంది. బ్రిటీష్ వాడి తుపాకీకి గుండె చూపిన యోధుడు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు. జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారని చెప్పారు.

గుంటూరు జిల్లాలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను.జిల్లాలోని పెదనందిపాడులో సహాయ నిరాకరణ ఉద్యమం జరిగింది. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలిలో ఆందోళనలు జరిగాయి. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని తెనాలికి చెందిన ఏడుగురు ప్రాణ త్యాగం చేశారు. మంగళగిరిలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు, ఆనాటి ఘట్టాలను గుర్తు చేస్తూ ఒక మ్యూజియంను ఏర్పాటు చేయబోతున్నాం. స్వాతంత్ర్యోద్యమంలో చెరగని ముద్ర గుంటూరుదని అభివందించారు.

2019 నుండి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లో చీకటి రోజులు చూసాం. గత ప్రభుత్వం ఐదేళ్ల లో 10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ళు వెనక్కి నెట్టారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అడ్రెస్స్ లేకుండా పోయింది. 2024 లో ప్రజలు చరిత్ర సృష్టించారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 164 సీట్ల లో ఎన్డీయే ను గెలిపించి రికార్డులు బద్దలు కొట్టారు. ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తో రాష్ట్రం చీకటి నుండి వెలుగు వైపు తొలి అడుగు వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవనన్న కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు వేసారు.

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయి. పెన్షన్ 4 వేలు చేసాం, దివ్యాంగులకు 6 వేలు, పూర్తిగా బెడ్ కే పరిమితం అయితే 15 వేలు. నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నా దేశంలో ఏ రాష్ట్రంలో కూడా 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు. ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ఒక్కరిని బడికి పంపి, ఇంకొకరిని పనికి పంపాలి అనేది గత ప్రభుత్వ విధానం. కానీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చారు. 67 లక్షల 27 వేల మంది పిల్లలకు 10,091 కోట్లు అందించారు. అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకి 7 వేల సాయం మొదటి విడత కింద అందించాం. దీపం పథకం కింద 2 కోట్ల సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందించాం. ఈ రోజు నుండి స్త్రీ శక్తి కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. గత ప్రభుత్వ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చెయ్యలేదు. మీ ప్రజా ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డిఎస్సి నిర్వహించి టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసింది. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 9.35 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నాం. ఆర్సెలార్ మిట్టల్, ఎన్టిపిసి, బిపిసిఎల్, టిసిఎస్, కాగ్నిజెంట్, సత్వా, ఏఎన్ఎస్ఆర్, ఎల్జీ ఎలెక్ట్రానిక్స్, రెన్యూ ఇలా అనేక పెద్ద సంస్థలు ఏపీకి వచ్చాయి.

విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

విద్యా వ్యవస్థలో ఏడాదిగా సమూల మార్పులు తెచ్చాం. గతంలో 1200 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఉంటే ఇప్పుడు 9600 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేసాం స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన స్వాతంత్ర్య సమరయోధులకు, అమరయోధుల కుటుంబాలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్న కలెక్టర్, సత్వర న్యాయ సేవలు అందిస్తున్న జిల్లా న్యాయమూర్తి, శాంతిభద్రతలను కాపాడటానికి నిరంతరం కృషి చేస్తున్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఆయన బృందానికి నా ప్రత్యేక అభినందనలు. తెలిపారు.

శకటాల ప్రదర్శనలో, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన శాఖల అధికారులకు, పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర మానవ వనరులు మంత్రి నారా లోకేష్ మెమెంటోలు అందించారు.

వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఎపిఎంఐపి ద్వారా 35 మంది రైతులకు రూ.12.8 లక్షల విలువైన స్పింకర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాల మంజూరు పత్రాలను, జిల్లాలో 15,603 స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి,ఉన్నతి ద్వారా రుణాలు రూ.170 కోట్లు చెక్కును లబ్ధిదారులకు మంత్రి నారా లోకేష్ అందించారు. జిల్లా సైనిక సంక్షేమ నిధి కి డీఆర్డీఏ స్వయంసహాయక సంఘాలు అందించిన విరాళం రూ. 6,41,475 లను మంత్రి లోకేష్ చేతులు మీదుగా సైనిక సంక్షేమ శాఖ అధికారులకు అందించారు.

## మంత్రి నారా లోకేష్ కి శుభాకాంక్షలు తెలిపిన మన్నవ



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నారా లోకేష్ కి పుష్పగుచ్ఛం అందజేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ . శుభాకాంక్షలు చెప్పి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను కాపాడుకోవాలి : చీఫ్ విప్ జీవీ

(మొదటి పేజీ తరువాయి)

అభివర్ణించారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ప్రజాస్వామ్యం కొనసాగుతుందని, రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడతామని పేర్కొన్నారు.

**వెయ్యి అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన**

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వినుకొండలో నిర్వహించిన హర్‌ఘర్ తిరంగ ర్యాలీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. నరసరావుపేట రోడ్డులోని తహసీల్దార్ కార్యాలయం నుంచి శివయ్య స్తూపం సెంటర్ వరకు 1000అడుగుల భారీ జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆ ప్రదర్శనను చీఫ్ విప్ జీవీ జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ జెండా చేత పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొని దేశభక్తిని చాటారు. దేశ నాయకుల త్యాగాలు, భారత సంస్కృతిని తెలియజేసేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. వేడుకల్లో అధికారులు నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్

## స్త్రీ శక్తి పథకం.. మహిళల ప్రగతి రథచక్రం

### స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

స్త్రీ శక్తి స్త్రీ శక్తి పథకం మహిళల ప్రగతి రథచక్రంగా మారనుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శు క్రవారం స్థానిక బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మేయర్ కోవెలమూడి నాని, రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకం మహిళలకు ఆర్థిక భరోసా కల్పించనుందని తెలిపారు. స్త్రీ శక్తి పథకం మహిళల ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మస్థైర్యానికి పెంపొందిస్తుందని చెప్పారు. చిరు ఉద్యోగులు, కార్మికులు ప్రతి రోజూ ఉద్యోగ, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళుతుంటారని చెప్పారు. వీరికి ఆర్థిక భారం ప్రతి నెలా రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు ఉంటుందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇలాంటి మహిళలకు ప్రతి నెలా రూ.2 వేల నుంచి రూ.4 వేల రూపాయలు ఆదా కానుందని వెల్లడించారు. ఇది వారి కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది. సీఎం చంద్రబాబు నాయుడు మహిళల కోసం ఇప్పటికే అనేక గొప్ప పథకాలు ప్రారంభించారని, ఈ పథకం గేమ్ చేంజర్ గా మారుతుంది అన్నారు. గుంటూరు జిల్లాలో 43 బస్సుల్లో మహిళలకు జీరో టికెట్ ద్వారా ఉచిత ప్రయాణాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఏటీఎం సత్యనారాయణ, ఇంచార్జ్ ఆర్ఎం సామ్రాజ్యం, డిపో మేనేజర్లు సత్యనారాయణ, సునీత తదితరులు పాల్గొన్నారు

## లోకేష్‌కి స్వాగతం పలికిన రావిపాటి



**గుంటూరు, మేజర్ న్యూస్ ::** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జెండా వందన కార్యక్రమానికి గుంటూరు విచ్చేసిన యువనేత విద్యా ఐటి మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ కి జిల్లా ముఖ్యనేతలు అధికారులతో కలిసి పుష్పగుచ్ఛంతో శుక్రవారం. ఘనస్వాగతం పలికారు. స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసిన వారిలో. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ. తదితరులు ఉన్నారు.

# పెదనందిపాడు పోరాటాలకు స్ఫూర్తి

**– ఎమ్మెల్యే సుజనా చౌదరి**





**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు ప్రాంతం స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించినదని ఈ ప్రాంతంలో పుట్టిన ఆంధ్ర శివాజీ పర్వతనేని వీరయ్య చౌదరి, కొల్లా వెంకయ్య లాంటి స్వాతంత్ర సమర యోధులు పుట్టిన ప్రాంతం అని మాజీ రాజ్యసభ సభ్యులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి(సుజనా చౌదరి అన్నారు. శుక్రవారం స్థానిక పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాటాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని అయన చెప్పారు. ఈ ప్రాంతంలో పుట్టిన జస్టిస్ లావు నాగేశ్వరరావు, విజ్ఞాన్ విద్య సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య లాంటి వారు కూడా ఈ ప్రాంతం వారేనని అయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో స్థాపించిన ఈ కళాశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ప్రపంచం నలుమూలల వివిధ ఉన్నత స్థానాలలో స్థిరపడి ఎంతో మందికి మార్గదర్శకంగా ఉన్నారని, వారి వలే మీరు కూడా బాగా చదివి కళాశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్ జోలికి వెళ్ళరాదని, వాటికి బానిసలుగా మారితే జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించి వారు అటువైపుకు పోకుండా చూడాలని లెక్చరర్‌లకు సుంచించారు. అనంతరం తాను ఎంపీ గా ఉన్న సమయంలో 25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన విద్యార్థినిలవెయిటింగ్ హాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జాతీయ జెండాను మరొక అతిధి నల్లమోతు రత్తయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ వీరరాఘవయ్య, ఫిజికల్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాసరావు, యాజమాన్య సభ్యులు నర్రా బాలకృష్ణ, నర్రా వీరయ్య, పి గిరి, మాదల వెంకటేశ్వర్లు, గేరా రత్నం, పి. రత్నం, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, నంది పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిప్స్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరం లోని నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహణలో నడుస్తున్న చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (చిప్స్) కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జి రెక్టర్ ప్రొఫెసర్ కె. రత్నశీలమణి, ఏపీ ప్రైవేట్ ఫార్మసీ కాలేజీ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సియర్ ఫార్మా ఫోరం అధ్యక్షులు ప్రొఫెసర్ టీవీ నారాయణ, సిఎస్ఐఆర్– ఐఐసిటి హైదరాబాద్ డైరెక్టర్ గ్రేడ్ సైంటిస్ట్ డాక్టర్ కే. సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రత్నశీలమణి మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భారతదేశం ఫార్మసీ రంగంలో ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఫార్మసీ రంగంలో యువత కృషి అవసరమని ఆమె పేర్కొన్నారు. ఫార్మసీ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రొఫెసర్ టీవీ నారాయణ విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు. "మీరు మందులు పంపిణీ చేసే వ్యక్తులు మాత్రమే కాదు, ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించే శాస్త్రవేత్తలు, పరిశోధకులు, మరియు సమాజ సేవకులు" అని ఆయన అన్నారు. కోవిడ్ సమయంలో భారతదేశం "విశ్వ ఫార్మసీ"గా గుర్తింపు పొందిందని, ఇప్పుడు ఆ బాధ్యతను యువత భుజాలపై మోసే సమయం వచ్చిందని పేర్కొన్నారు. డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ "ఈ రోజు మీ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి. మీరు ఎన్నో కష్టాలు, శ్రమల ఫలితంగా ఈ ఘనమైన గ్రాడ్యుయేషన్ డే జరుపుకుంటున్నారు. ఇది కేవలం డిగ్రీ పొందిన రోజు మాత్రమే కాదు ు ఇది సమాజానికి సేవ చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారని ప్రకటించే రోజు. మీ ప్రయాణం ఇప్పుడే ప్రారంభమవుతోంది అన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర విద్యార్థులను ఉద్దేశించి హృదయపూర్వక సందేశం ఇచ్చారు. విద్యార్థులు చూపిన కృషి, పట్టుదలపై ప్రశంసలు కురిపిస్తూ, గ్రాడ్యుయేషన్ అనేది విద్య మరియు సేవల జీవన ప్రయాణానికి ఆరంభమని గుర్తు చేశారు. వినయంగా ఉండాలని, కొత్త విషయాలపై ఆసక్తి కలిగి ఉండాలని, ఆరోగ్యరంగానికి ఉపయోగపడే విధంగా తమ పాత్రను పోషించాలని సూచించారు. కళాశాల కార్యదర్శి మరియు ప్రతినిధి డాక్టర్ సి.ఎన్. శ్రీనివాస్, కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ కూడా సభను ఉద్దేశించి మాట్లాడారు. డాక్టర్ శ్రీనివాస్ సంస్థ అభివృద్ధి ప్రయాణాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దే లక్ష్యాన్ని వివరించారు. గోపాలకృష్ణ మెంటార్షిప్, సంఘబలం, మరియు వృత్తిపరమైన స్థిరత్వం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో 2021–25 బ్యాచ్ బి.ఫార్మసీ మరియు 2019–25 బ్యాచ్ ఫార్మ్.డి విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. మొత్తం 130 మంది విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కంచి. శ్రీనివాస రావు ఐపీఎస్ జాతీయ జెండాను ఎగురవేసి, ఇతర పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బందితో కలసి వందనం చేశారు. ఎస్పీ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, స్వయంగా మిఠాయిలు పంచిపెట్టారు ఎస్పీ సందేశ భిన్నత్వంలో ఏకత్వం ఎల్ ఉట్టి పడే విధంగా కుల, మత, వర్గ, ఆర్థిక భేదాలు అన్నింటినీ పక్కన పెట్టి దేశమంతా జరుపుకునే ఏకైక వేడుక స్వాతంత్ర్య దినోత్సవం అని ఆయన తెలిపారు మన స్వేచ్ఛ, సమానత్వాల కోసం పూర్వీకులు చేసిన త్యాగాలు, యుద్ధాలు, తిరుగుబాట్లు ఫలితంగా మనం స్వతంత్ర భారతదేశ పౌరులమయ్యామని గుర్తు చేశారు. వారి వారసత్వాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా సోదరభావంతో అందరికీ అనుకూల వాతావరణం కల్పించాలనే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్పీ కంచి. శ్రీనివాస రావు, ఐపీఎస్ అదనపు ఎస్పీ జె వి సంతోష్ అదనపు ఎస్పీ వి సత్తిబాబు అదనపు ఎస్పీ క్ష్మీపతి ఏ. ఆర్ డిఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి సీఐ 1 బి సురేష్ బాబు యస్బీ శరత్ బాబు ఆర్ ఐ లు ఎస్ కృష్ణ, ఎల్ గోపీ నాథ్ రాజా ఇతర పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** భారత దేశ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం పెదనందిపాడు మండలంలోని గ్రామ సచివాలయల్లో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**తహసీల్దార్ కార్యాలయంలో...**

తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేనప్రియ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ ఎస్ కె కరీముల్లా, వీరోవోలు, కార్యాలయ సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్‌లో...**

స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మధు పవన్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాటాల ఫలితమే ఈ స్వాతంత్రం వచ్చిందని వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని అయన చెప్పారు. ఈ కార్యక్రమం లో ట్రైని ఎస్ఐ లు ఎ రామచంద్ర రెడ్డి, ఎస్ వెంకట రమణయ్య, ఎ ఎస్ ఐ శివకుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**పెదనందిపాడు ఉపమార్కెట్ యార్డ్‌లో...**

పెదనందిపాడు ఉప మార్కెట్ యార్డ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బి అమరేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పలువురు డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్ని ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్యాలయాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో స్త్రీ శక్తి బస్సు ప్రయాణం ప్రారంభం

**– పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' – ఉచిత బస్సు ప్రయాణ పథకం గుంటూరు బస్ స్టేషన్‌లో సహచర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....**

"గ్రామాల నుండి పట్టణాలకు రాకపోకలు చేసే పేద మహిళలు నెలకు సుమారు 10,000 వరకు సంపాదిస్తున్నప్పటికీ, కేవలం ప్రయాణ ఖర్చులకే 2,000 వరకు వెచ్చించాల్సి వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఈ పథకం వల్ల ఆ భారాన్ని తగ్గించడమే కాకుండా, వారికి ఆర్థికంగా, మానసికంగా కూడా పెద్ద ఉపశమనం లభిస్తుంది" అని తెలిపారు. ఇది కేవలం రవాణా సౌకర్యం కాదు, ఒక సామాజిక విప్లవం ప్రారంభం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభివర్ణించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోందన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఇప్పటికే మహిళలకు అండగా ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం వంటి పథకాలు అమలు చేశారని, నేడు ఉచిత బస్సును మహిళలకు అందుబాటులో తీసుకొచ్చిందన్నారు.

# ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలి

**– విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్**

**– విజ్ఞాన్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**




**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవడం కోసం కాదు, ఇతర దేశాలకు ఆదర్శంగా నిలవడం కోసం అన్ని సూచనలు మనకు అనుకూలంగా ఉన్నాయని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాల, ఫార్మసీ, జూనియర్ కళాశాలలో ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పంద్రాగస్టు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యుద్ధాల్లో వీరమరణం పొందిన సైనికులకు నివాళిగా ఏర్పాటు చేసిన అమర్ జవాన్ స్థూపానికి ముందుగా నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. విద్యార్థులు జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ, ఎన్‌సీసీ పరేడ్ ఎంతగానో ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ భారత్ ఒక వెనుకబడిన దేశం నుంచి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా మారిందన్న గర్వం మనకుండాలన్నారు. స్వాతంత్ర్యం అంటే అన్ని ఆటంకాల నుండి విముక్తి, పేదరికం నుండి విముక్తి, కష్టాల నుండి విముక్తి, చివరికి ఆనందాన్ని అనుభవించే స్వేచ్ఛని తెలియజేసారు. నిజమైన స్వాతంత్ర్యం అంటే ప్రతి పౌరుడు స్వేచ్ఛను అనుభవించడమేనని, ప్రతి పౌరుడు సంతోషంగా జీవించినప్పుడే ఆ స్వేచ్ఛకు అర్థం ఉంటుందన్నారు. మహాత్మాగాంధీ అనుసరించిన అహింస అనే వ్యూహం వలనే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆయన ఈ సూత్రానికి కట్టుబడి, నమ్మి సమర్థించుకున్నారన్నారు. ఈ వ్యూహం భారతదేశానికి శాంతి ప్రియ దేశంగా మలచుకునే బలమైన పునాదిని ఇచ్చిందన్నారు. ప్రతి భారతీయుడిలో శాంతియుత జీవన విధానానికి అనుకూలమైన స్వభావాన్ని పెంచిందన్నారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, భారతదేశం మీ చేతుల్లో సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ డీ.విజయ రాము మాట్లాడుతూ దేశం ఎంత ప్రగతి సాధించినా... ఇంకా చేయాల్సింది, ప్రయాణించాల్సింది మిగిలే ఉంటుందన్నారు. విద్యార్థుల్లో ఎంత సృజనాత్మకత ఉంటే దేశం అంత వృద్ధిలోకి వస్తుందన్నారు. వచ్చే 10 నుంచి 20 ఏళ్లలో భారతదేశం ప్రపంచ దేశాలలో అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందన్నారు. అనంతరం వారం రోజుల స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన డిబేట్, మాక్ పార్లమెంట్, క్విజ్, డ్రాయింగ్, హ్యాండ్ పేయింటింగ్, ఎలక్యూషన్, షార్ట్‌ఫిల్మ్‌లో సత్తాచాటిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ డీ.విజయరాము, వం–స్టీ అడ్వైజర్, మాజీ డీజీపీ మాలకొండయ్య, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, లారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు






**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డునందు గల హిందూ ఫార్మసీ కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం. వి. నాగభూషణం తెలిపారు. విశ్రాంత మేజర్ జనరల్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, గుంటూరు న్యూరాలజీ ప్రొఫెసర్ అండ్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్. కుమారవేలు, ఎండీ,డి.ఎం. ముఖ్య అతిథి గా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించి ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి మనం స్వాతంత్ర్యం పొందటానికి కృషి చేసిన నాయకులను స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలు అర్పించిన అమర వీరులను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై విజయవంతంగా జరిపిన దాడిని గురించి విద్యార్థులకు తెలియజేశారు. భారత దేశం డిఫెన్సు రంగంలో అభివృద్ధి చేసిన లేజర్ వెపన్స్, వాటి ప్రాముఖ్యతను గురించి వివరించారు . ముఖ్య అతిథి గా విచ్చేసిన డాక్టర్ ఎస్. కుమార వేలు లాంటి సీనియర్ ఆర్మీ అధికారి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రావటం తమ విద్యార్థుల అదృష్టం గా భావిస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ జాతీయ భద్రత, విద్యార్థుల పూర్వ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం గారి జీవిత చరిత్రను తెలుసుకొని స్ఫూర్తిని పొందాలని అన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను ఉపయోగించుకొని ఉత్తమ పౌరులుగా, ఉత్తమ ఫార్మాసిస్ట్ లు గా ఎదగాలని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. ఎస్. మధుసూదన రావు మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు అటానమస్ సంస్థ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రవేశ పెట్టిన నిబంధనలకు అవసరమైన కార్యక్రమాలను చక్కగా నిర్వహించి యాజమాన్యానికి సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్,సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథిని శాలువా, మొమెంట్ లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య, డాక్టర్ ఎ. ప్రత్యూష, ఎన్ సి సి, ఏ ఎన్ ఓ లఫ్టినెంట్ సి. హెచ్. ఆజత్ బాబు, అధ్యాపకేతర, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నరసరావుపేటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వివిధ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, తిలక్ స్కూలు, మున్సిపాలిటీ బాయ్స్ స్కూలు, మున్సిపాలిటీ ప్రభుత్వ గర్ల్స్ స్కూలు, మున్సిపల్ కార్యాలయం, మరియు మండల పరిషత్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో జెండా వందన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం మన దేశ చరిత్రలో ఒక గొప్ప మైలురాయి. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సాధించిన మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడానికి దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని సంకల్పించే సమయం. నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సామాజిక న్యాయం, మరియు ప్రజల సంక్షేమం కోసం మన ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తోంది. మనం అందరం కలిసి రాష్ట్ర, దేశ సంపదను పెంచే దిశగా పాటుపడాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్ బాబు స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పిస్తూ, వారి త్యాగాలు ఈ తరం యువతకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. మన దేశం ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తోంది. ఈ అభివృద్ధిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ముఖ్యం. నరసరావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం మా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. విద్య, ఆరోగ్యం మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం అని ఆయన ఉద్ఘాటించారు. జెండా వందన కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు, స్థానిక నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొని జాతీయ గీతాన్ని గౌరవంగా ఆలపించారు స్కూలు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి గీతాలతో వేడుకలకు మరింత ఉత్సాహాన్ని జోడించారు. కూటమి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ వేడుకలు దేశభక్తి ఐక్యత మరియు అభివృద్ధి సందేశాన్ని ప్రజల్లో మరింత బలపరిచాయి నరసరావుపేట పట్టణం స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సాహంతో ఉప్పొంగింది.

# ప్రశంసాపత్రాన్ని అందుకున్న సత్తెనపల్లి ఎక్సైజ్ ఎస్సై కె. నాగలక్ష్మి





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్సై కె. నాగలక్ష్మి ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్నీ పొందింది. 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచి నేరాల నియంత్రణలో , ప్రభుత్వ రెవెన్యూ కాపాడడంలో , ప్రజలను మద్యపానం మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడంలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఎక్సైజ్ ఎస్సై కె. నాగలక్ష్మికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ కమిషనర్ డైరెక్టర్ ప్రశంసా పత్రాన్ని ఇచ్చి అభినందించారు. అలాగే ఎక్సైజ్ కానిస్టేబుల్స్ v. హనుమ K. రాంబాబులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ప్రశంసా పత్రాన్ని అందించారు. ప్రశంసా పత్రాలు పొందిన ఆ ముగ్గురినీ ఎక్సైజ్ సీఐ పి విజయ్ కుమార్ మరియు సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సత్తెనపల్లి మండలం నుండి ముగ్గురు ఉత్తమ పంచాయతీ కార్యదర్శులు








**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి మండలం నుండి ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు ఉత్తమ పంచాయతీ కార్యదర్శులుగా పురస్కారాలు అందుకోవడం మండలానికి గర్వకారణంగా ఉందని ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. నందిగామ పంచాయతీ కార్యదర్శి కుంభా వెంకటేశ్వర్లు, భట్లూరు పంచాయతీ కార్యదర్శి చెల్లంచెర్ల శ్రీనివాస్ రావు, కంటెపూడి పంచాయతీ కార్యదర్శి కాల్వపల్లి అంజి రెడ్డి లు శుక్రవారం నర్సరావుపేటలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శులు గా పురస్కారాలు అందుకున్నట్లు ఎంపిడిఓ ప్రకటించారు. పురస్కారాలు గెలుచుకున్న పంచాయతీ కార్యదర్శులను మండలంలోని సహచర పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు, గ్రామపెద్దలు, సచివాలయాల సిబ్బంది అభినందించారు.

# నూతనంగా ఆధునిక మల్టీ స్పెషాలిటీ రెండవ క్లినిక్ ప్రారంభం

**– స్త్రీల వైద్య నిపుణురాలు శిల్పా సింధూర కడియాల**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**
గుంటూరులోని అమరావతి రోడ్డులో ఆధునిక మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రెండో బ్రాంచ్ ని స్త్రీల వైద్య నిపుణురాలు శిల్ప సింధూర కడియాల శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్ప సింధూర మాట్లాడుతూ కొత్తపేటలో ఆధునిక హాస్పిటల్ విజయవంతంగా నిర్వహిస్తూ రెండవ క్లినిక్‌ను ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మా హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకమైన చికిత్సలు అన్ని చూడబడనని, స్త్రీలు ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. క్లినిక్ ప్రారంభించిన సందర్భంగా ఉచితంగా ఓపి, రక్త పరీక్షలు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మా హాస్పిటల్ నందు ఎముకల, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని అత్యవసర చికిత్సలు చూడబడునని డాక్టర్ శిల్ప సింధూర కడియాల తెలిపారు. అనంతరం నగర ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.


# అసమానతలు లేని భారత్ స్వాతంత్ర దినోత్సవ ధ్యేయం కావాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :** సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అసమానతలు లేని భారత్ ను సాధించడమే 79వ స్వాతంత్ర్య దినోత్సవ ధ్యేయం కావాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్య క్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కోరారు. ఈనెల 15వ తేదీన గుంటూరులోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని ప్రసం గించారు. రిటైర్డ్ సీనియర్ జడ్జి దాసరి బాల కృష్ణయ్య ప్రసంగిస్తూ విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. ఇ.వి.నారాయణ కృషి ఫలితంగా గత 20 సంవత్సరాలలో 2.25 కోట్ల రూపాయల స్కాలర్ షిప్ లను పేద విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి, కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నేతలు వాకా రామ్ గోపాల్ గౌడ్, బెల్లంకొండ సదాశివ గౌడ్, జల్లెడ శ్రీనివాసరావు, వీరంకి రంగారావు, వడ్డే0 గుంట సుబ్బా రావు, బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, చిలకా చంద్రమౌళి, డా. తాతా సాంబశివరావు, డా. నారగాని కృష్ణ, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాస రచన, డిబేటింగ్, క్విజ్, సంగీత పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

# సత్తెనపల్లిలో న్యాయవాదులతో ముచ్చటించిన డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సత్తెనపల్లి వైఎస్సార్సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను వైసీపీ సమన్వయకర్త డా. గజ్జల సుధీర్ బార్గవరెడ్డి ఎగరవేశారు. అనంతరం రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులపై, మరీ ముఖ్యంగా పులివెందులలో జరిగిన ఎన్నికలపై, సోషల్ మీడియాలో వస్తున్న పలు వార్తలు, ముఖ్య విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో జరిగే పరిణామాలకు తగ్గట్టు న్యాయవాదులు చట్టపరంగా సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అడ్వకేట్స్ పక్కాల సూరిబాబు, రాజారపు శివనాగేశ్వరరావు, ఏం. లింగారెడ్డి యం. మణి బాబు, పెండం బాబురావు, జూపల్లి శేషయ్య, ఎం ఏడుకొండలు, కాశీ మాల మార్కు, రామిరెడ్డి, సాంబి రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, హరి మణికంఠ, ఆకుల నాగార్జున, పి సుధీర్, బాధినేడు శ్రీనివాసరావు, షేక్ నాగూర్ బాబు, ఎస్ నాగరాజు, ఎన్ రామాంజనేయులు, సి హెచ్ మరియదాసు, గుంటూరు మాణిక్యరావు, పి వర్మ, లాజర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# నాగమణి బాయికి ఉత్తమ సేవ ప్రశంసా పత్రం



**గుంటూరు మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆఫీస్ సబార్డినేట్ హొదాలో మాళావత్ నాగమణి బాయికి 2025-8-15వ తేదీన పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ పి రామారావుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో కార్యాలయంలో అప్పచెప్పిన విధులను నిర్వర్తించాలని, అప్పుడే ఉత్తమ సేవకులుగా గుర్తింపు పొందుతారని పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ పి రామారావు అన్నారు. నాగమణి బాయిని ప్రశంసించిన వారిలో ఏడి (ఏహెచ్) డాక్టర్ కె. వెంకట రామయ్య, విఏఎస్ డాక్టర్ బి. ప్రతాప్ రెడ్డి, విఏఎస్ డాక్టర్ సి. మాధవి విఎల్ ఓ జి.సువర్ణ కుమారి, ఎల్ ఎస్ఏ కంబాల. శ్రీనివాసరావు, విఏ లు జె. అప్పన్న, వి.వేణుగోపాలరావు, మాళావత్ నరేంద్రనాయక్, పరిమి శ్రీనివాసరావు( రామారావు), చింతగుంట్ల. శ్రీనివాస రెడ్డి, జెర్రిపోతు. రమాదేవి, ఏ హెచ్ ఏ లు, గోపాలమిత్రాలు, పశుమిత్రాలు తదితరులు అభినందనలు తెలిపారు.

# వైసీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి వైసీపీ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల్ సుధీర్ భార్గవరెడ్డి హాజరై జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల వల్లనే స్వతంత్రం లభించింది అన్నారు. వారిని గుర్తు చేసుకుంటూ ఒక నిమిషం మౌనం పాటించారు. నాయకులు కార్యకర్తలు అభిమానులకు 79 వ సంవత్సరం స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లీగల్సులు న్యాయవాదులను కలసి ఇప్పుడు జరుగుతున్న పరిణామాలపై కొద్దిసేపు ముచ్చటించారు. నాలుగు మండలాలు అధ్యక్షులు ఆయా విభాగాల నాయకులుతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, చల్లంచర్ల సాంబశివరావు, పక్కాల సూరిబాబు,రాయపాటి పురుషోత్తం, కళ్ల విజయభాస్కర్ రెడ్డి, రాజారపు శివ నాగేశ్వరరావు, అచ్యుత శివప్రసాద్, బాసు లింగారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

**– ఎమ్మెల్యే బూర్ల**

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఎందరో మహనీయుల త్యాగఫలం వల్లనే మనకు స్వాతంత్ర్యం లభించిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు క్యాంపు కార్యాలయం నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, డి ఆర్ యుసిసి సభ్యులు సూరిశెట్టి హరీష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెనాలిలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**తెనాలి, మేజర్ న్యూస్ :** స్వతంత్ర దినోత్సవ వేడుకలు తెనాలిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రయివేటు విద్యా సంస్థలు, ప్రయివేటు కార్యాలయాలు, పలు స్వచ్ఛంద సంస్థ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. స్థానిక కొత్తపేటలోని కోర్టు ప్రాంగణంలో 11 వ జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన యోధులను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను ఆమె అందించారు. కార్యక్రమంలో తహశీల్దారు కె వి గోపాలకృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల త్యాగ ఫలాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ లక్ష్మీపతి రావు, వైస్ ఛైర్మెన్ అత్తోట నాగవేణి, మేనేజర్ విల్సన్ జయకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్



వాణి, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వా ఏసుబాబు, పలువురు కౌన్సిలర్లు, సిబ్బంది ఉన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశం కోసం పాటు పడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఈ నాటి యువత వారి స్ఫూర్తిని కలిగి ఉండాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు. స్థాని వైసిపి కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆవిష్కరించారు. మహనీయులను నేటి యువ తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్, పలువురు నాయకులు పాల్గొన్నారు. బుర్రిపాలంలోని వెస్ట్ బెర్రీ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో తహసీల్దార్ కె వి గోపాల కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల క్రమశిక్షణతో విద్యానభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లితండ్రులకు, దేశానికి గౌరవం కలిగేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**– పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి**

**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల మండలం తాసిల్దార్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరయ్యారు. ముందుగా దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి, ఆయన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. పంద్రాగస్టు గురించి ఆయన మాట్లాడుతూ గతంలో మన వెనకబాటును చూసి నవ్వుకున్న దేశాలు నేడు వృద్ధి చెందుతున్న భారత్ వైపు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక, పారిశ్రామిక, అంతరిక్ష పరిశోధన, వైద్య, విద్యా వ్యవసాయ,రవాణ వంటి రంగాల్లో మన దేశం శరవేగంగా అభివృద్ధిని సాదిస్తోందని ఆయన వివరించారు. నేడు గర్వంగా తలెత్తుకోని మేము భారతీయులం అని చెప్పుకునే స్థితి ప్రధాని మోదీ దేశ గతి మార్చి, తీర్చి దిద్దారని కొనియాడారు. అనంతరం ఎమ్మార్వో బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రానికి కారణమని వారి త్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. అనంతరంస్కూల్ విద్యార్థులు స్వాతంత్ర ఉద్యమానికి



సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి కిరణ్ కుమార్, ఆర్ ఐ అనిల్ కుమార్, వీఆర్వో నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ రంగారావు, కార్యాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పంట నష్టం అంచనాలు వేయాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :** కాజ వద్ద నుండి సంగం జాగర్లమూడి వరకు గుంటూరు నల్లా డ్రైవ్ ని శాశ్వత ప్రాతిపదికన వెడల్పు చేసి ఆధునికరించాలని హోప్పేట కాజీపేట కొలకలూరు రైతులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని రైతులు కోరారు. శుక్రవారం ముంపుకు గురైన పొలాలను పరిశీలించేందుకు వచ్చిన సిపిఎం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బృందానికి రైతులు తమ సమస్యల్ని విన్నవించారు. రెడ్డి రవి కిరణ్ కుమార్, ఎలవర్తి కాంతారావు, వల్లూరి సుజారావు, ఎలవర్తి నాగేశ్వరరావు, పెదపూడి మాణిక్యాలరావు, మెరుగుపల్లి నిరీక్షణ రావు, ఎలవర్తి కాంతారావు, వల్లూరి శ్రీనివాసరావు తదితర రైతులు కౌలు రైతులు తమ ఆవేదనను నాయకులకు వెళ్లబోసుకున్నారు. హోఫ్ పేట దేవరాయ భట్టు పాలెం తంగెళ్ళమూడి నంబూరు పెనుమూరి ప్రాంతాల్లో సుమారు పదివేల ఎకరాలు భారీ వర్షాలకు వరదలకు ముంపు గురైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ భావనారాయణ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి శ్రీనివాస్ కు తెలిపారు. నల్ల డ్రెయిన్ కట్టలను పట్టిష్టపరచాలని కొన్నిచోట్ల ట్రైన్ లోని మురుగు పంట పొలాలను ముంచెత్తింది. ట్రైన్ పోయేవకుంది మోసపోతుందని దీనివల్ల మొరుగు ప్రవాహం ఎగదన్ని పొలాలు ముంపుకు గురవుతుందని రైతులు వివరించారు. గత సంవత్సరం కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొన్నామని వారు తమ ఆవేదన వెలిబుచ్చారు. గత సంవత్సరం కూడా వాస్తవ సాగుదారులకు ప్రభుత్వ పరిహారం అందలేదని ఈ సంవత్సరమైనా సక్రమంగా పరిహారం అందజేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం రెండు పర్యాయాలు ఎదబెట్టడం వలన ఎకరమునకు 10 నుండి 15వేల రూపాయలు నష్టంతో పాటు పొలాల



మీద నిలవబెట్టుకున్న ఎరువులు ఎరువులు కూడా తడిసి ముద్దవ్వడం వలన మరో పది పదిహేను వేలు నష్టపోయినట్టు వారు తెలిపారు. నాయకులు రైతులు కౌలు రైతులతో మాట్లాడుతూ ఎకరానికి రూ. 10 వేలు సహాయం తో పాటు సక్రమంగా ఎన్యుమరేట్ చేయాలని ఎరువులు విత్తనాలు ఉచితంగా అందజేయాలని కోరుతూ ఈనెల 18వ తేదీన వ్యక్తిగత అర్జీలు తీసుకొని తెనాలి తహసిల్దార్ కార్యాలయమునకు రావలసిందిగా తెలిపారు.

# విద్యాభివృద్ధికి చేయూత ఇవ్వాలి



**వెంగలాయపాలెం (గుంటూరు) మేజర్ న్యూస్:** సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి చేయూత ఇవ్వాలని వెంగలయపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మణికుమార్ కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో 2024–25 సంవత్సరంలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన గోగినేని వెంకటేశ్వర్లు తన భార్య గోగినేని చిన్నమ్మ జ్ఞాపకార్థం రూ. 24 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ సర్పంచ్ నల్లపాటి లలిత కుమారి చేతుల మీదుగా రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించటం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులు రంగమ్మ, వైవి శ్రీనివాసరావు, అక్రమున్నీసా, అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందించారు. వెల్లంకి నాగరాజు మైకును పాఠశాలకు అందించారు.

# ఉత్తమ కమిషనర్‌గా అవార్డు పొందిన వేణుబాబు



**మాచర్ల మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణు బాబు మాచర్ల మున్సిపల్ అభివృద్ధికి చేసిన కృషికి, సేవకు గాను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డు పొందారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణు బాబును పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావు, సహచర అధికారులు అభినందించారు.

## ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సాంబశివరావు

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
సామాజిక సేవలో గత 30 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా ఉన్న జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావుకు జిల్లా స్థాయిలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబుల చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావు పేటలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సాంబశివరావు ఈప్రశంసా పత్రాన్ని వారి చేతుల మీదుగా అందుకున్నారు. ఫంక్షన్ ఏదైనా ఎక్కడ జరిగిన ఆహారం మిగిలి ఉంటే ఆహారాన్ని వృధా కాకుండా పేదవారికి పెడుతూ ఆదర్శంగా నిలిచారు సాంబశివరావు. ప్లాస్టిక్ వద్దు పర్యావరణం ముద్దు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ పర్యావరణ పెంపు కోసం మొక్కలు నాటడం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జన చైతన్య సమితి కార్యదర్శి సాంబశివరావు ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని అందుకోవటం వారు చేస్తున్న సేవకు నిదర్శనమని పలువురు సాంబశివరావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి మనోహర్,జిల్లా కలెక్టర్ అరుణ్ బాబులు చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని పొందడం ఎంతో ఆనందంగా ఉందని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు చేస్తామని సాంబశివరావు తెలిపారు.



# ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న జాన్ వెస్లీ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**



స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నరసరావు పేట పట్టణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సత్తెనపల్లి ఉప ఖజానా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అకౌంటెంట్ పెద్దింటి జాన్ వెస్లీ ఉత్తమ సేవ పుష్కరణ అందుకున్నారు. పల్నాడు కలెక్టర్ మేజిస్ట్రేట్ పి అరుణ్ బాబు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ కె. శ్రీనివాసరావు ద్వారా ఈ పురస్కారాన్ని పొందాడు. 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని అందు కున్నారు. ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న జాన్ వెస్లీ కి తోటి ఉద్యోగులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ సబ్ ఇన్స్పెక్టర్ గా గిరిబాబుకు ప్రశంసా పత్రం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
ఉత్తమ పోలీసుగా మండల ప్రజలకు సేవలందించిన ఎస్ఐ గిరిబాబుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం లభించింది. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు సమక్షంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ పత్రాన్ని అందజేశారు. ఎస్ఐ గిరిబాబుకు పలువురు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఉత్తమ సేవలందించిన తహసిల్దార్ కు ప్రశంసా పత్రం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
మండల తహసిల్దార్‌గా ఉత్తమ సేవలందించిన ధనలక్ష్మి కి మంత్రి నాదెండ్ల మనోహన్ నాయుడు, జెసి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమరయోధులకు ఘన సత్కారం చేశారు. ఉత్తమ సేవలందించిన తహసీల్దార్ కు పెదకూరపాడు రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

# విజ్ఞాన్‌లో స్వాతంత్రదినోత్సవ వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్ :**
విజ్ఞాన్ పలకలూరు ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నగరానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సుస్మిత విచ్చేసారు. జాతీయ పాతాకావిష్కరణ మరియు జాతీయ గీతాలాపనతో ప్రారంభమైన ఈ వేడుకలలో విజ్ఞాన్ స్కూల్, విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాల మరియు విజ్ఞాన్ డిగ్రీ & పి జి కళాశాల విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు, ఎన్ సీసీ క్యాడెట్ల పేరెడ్లు విశేషం గా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో విజ్ఞాన్ విద్యా సంస్థల సి ఈ ఓ డాక్టర్ లావు మేఘన మాట్లాడుతూ, విద్యార్థులంతా క్రమశిక్షణ తో సరైన జీవన శైలితో స్వతంత్రం గా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చక్కని విద్య తో, ఉన్నత విలువలతో పైకి ఎదగాలని కోరారు. విజ్ఞాన్ డిగ్రీ కళాశాల మరియు స్కూల్ విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో విజ్ఞాన్ నిరుల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక, డిగ్రీ & పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనురాధ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై. వెంకటేశ్వర రావు, విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. మల్లికార్జున బాబు మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాక్షిణ్యలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు స్వర్ణభారతి నగర్ లోని దాక్షిణ్య మానసిక వికలాంగుల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అఫీషియల్ స్పోర్ట్స్ పర్సన్ జయప్రకాష్ నారాయణ, దాక్షిణ్య సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ టివి రావు, బిజెపి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఐ షేక్ నఫీష్ బాషాకు రాష్ట్రస్థాయి సేవా పథకం



**మాచర్ల మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచి, నేర నియంత్రణలో చేసిన కృషికి, సేవకు గాను మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీష్ భాష రాష్ట్రస్థాయిలో ఇచ్చే సేవ పథకమును పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా తీసుకోవడం జరిగింది. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావు, సహచర అధికారులు సీఐ భాషను అభినందించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. అనారోగ్య పరిస్థితుల వల్ల ఆర్థిక సమస్యలతో ఇబ్బందులుపడుతున్న 46 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే గుంటూరు క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మొత్తం 46 కుటుంబాలకు రూ. 48,18,431 విలువ చేసే చెక్కులను అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నపూస కాలనీ యువకుడు పై కత్తితో దాడి

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణం వెన్నపూస కాలనీకి చెందిన గనుపు నాగమయ్య అనే యువకుడిపై అదే ప్రాంతానికి చెందిన పిడతల సుధాకర్ అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో బంధువులందరూ కలిసి మాట్లాడుతూ ఉండగా విడతల సుధాకర్ కత్తితో దాడికి తెగబడి అడ్డు వచ్చిన నాగమయ్యను పొడవడంతో రక్తస్రావమై కుప్ప కూలిపోగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బాధితుడి అన్న గనుపు కోటేశ్వరావు తెలిపారు. వైసిపి నాయకులు పిడతల సుధాకర్, పిడతల బాజీ, చిన్నబాబు, వెంకటరత్నం, దేవదాసు ప్రోత్బలంతో విడతల సుధాకర్ కత్తితో దాడి చేసి హత్య ప్రయత్నం చేసినప్పుడు వినుకొండ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కోటేశ్వరావు తెలిపారు. ప్రస్తుతం గాయపడ్డ నాగమయ్య పరిస్థితి విషమంగా ఉండి స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.



# విద్యుత్ కాంతుల్లో పోలిస్ స్టేషన్




**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని ఆగస్టు 15, శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా, పట్టణ పోలిస్ స్టేషన్‌ను విద్యుత్ లైటింగ్స్ తో ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం ఉదయం పోలిస్ స్టేషన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు సిఐ శోభన్ బాబు తెలిపారు.

# ఏపీ పోలిస్ ఉత్తమ సేవా పతకం అవార్డు గ్రహీత సిఐ శోభన్ బాబుకు మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీ అభినందన







**వినుకొండ మేజన్ న్యూస్ :** వినుకొండ ప్రతి సంవత్సరం ఉగాది కి హెూమ్ డిపార్ట్మెంట్ లో ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందికి ఉత్తమ సేవా పతకం అవార్డు ప్రకటిస్తారు... అందు లో భాగంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన వినుకొండ పట్టణ సిఐ యు. శోభన్ బాబుకు ఉగాది నాడు ఏపీ పోలిస్ ఉత్తమ సేవా పతకం అవార్డు ప్రకటించారు... ఆ అవార్డును స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సిఐకు సేవా పతకం అందజేసి అభినందించారు... అవార్డు అందుకున్న సిఐ ను జిల్లా కలెక్టర్, ఎస్పీ లు అరుణ్ బాబు, కంచి శ్రీనివాసరావు లు అభినందించారు.

# ఘనంగా ఏ ఎస్ ఆర్ పుట్టినరోజు వేడుక



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఏ ఎస్ ఆర్ సీడ్స్ అధినేత, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఎస్సార్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇంటూరి అంజిరెడ్డి, యోగేశ్వర రెడ్డి, వెంకటప్ప రెడ్డి, కోటిరెడ్డి, రామిరెడ్డి, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ,ఆగస్టు 15: భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి. వి. ఎన్. మాధవ్ ఆదేశాల మేరకు మరియు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశికుమార్ సూచనల మేరకు వినుకొండ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి ప్రస్తావిస్తూ, ప్రత్యర్థి దేశమైన పాకిస్తాన్‌కు సరైన బుద్ధి చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. దేశ రక్షణ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం బిజెపి కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లిబాపూజీ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కవలకుంట జాన్ బాబు, గొళ్ళ మస్తాన్ రావు, బండి వెంకటేశ్వర్లు, అయోధ్య మూర్తియ్య, జిల్లా ఉపాధ్యక్షులు గొడవర్తి సుజాత, పురేటి పేరయ్యగ్రరె అనిల్ బాబ్జీ తాత సత్యనారాయణ పెనుగొండ గాంధీ తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సత్తెనపల్లిలో సాయి కృష్ణ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

**– భారీగా తరలివచ్చిన ప్రజలు**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణం నరసరావుపేట రోడ్ లోని సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి పరిసర గ్రామ ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్,పల్మనాలజీ, కార్డియాలజీ ఆర్థోపెడిక్స్ లో విశేష అనుభవం ఉన్న ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని అవసరమైన రోగులకు బిపి, షుగర్, థైరాయిడ్ ,ఈసీజీ ,2డి E-CHO ,HB1AC,ఊపిరితిత్తుల సామర్థ్యం తెలిపే పరీక్షలు, Chest XRay మరియు మరె న్నో ల్యాబ్ టెస్ట్‌లు ఉచితంగా చేసి వారికి ఆయా వ్యాధులు పట్ల అవగాహన కల్పించి వారిలో ఉన్న అపోహలు తొల గించి అందరికీ ఉచితంగా



కూడా ఖరీదైన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో దాదాపు 450 మందికి పైగా రోగులు హాజరై పైన ఉదహరించిన పరీక్షలు చేయించుకొని సలహాలు మరియు సూచనలు పొందారు. ఈ సందర్భంగా ఈ మెగా శిబిరంలో పాల్గొన్న ప్రజలు సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ యాజమాన్యాన్ని మరియు ఇతర వైద్యుల్ని అభినందించి మా సత్తెనపల్లి పట్టణంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఈ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉచితంగా అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో సాయికృష్ణ హాస్పిటల్స్ వారు మరిన్ని ఉచిత మెడికల్ క్యాంపులు సత్తెనపల్లి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శిబిరంలో



పాల్గొన్న ప్రజలు ఆకాంక్షించారు. అలానే ఈ వైద్య శిబిరం ప్రారంభం కు ముందు సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రాంగణంలో 79 వ స్వతంత్ర దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ సింగరాజు విద్య తోపాటు 90 సంవత్సరాల ఒక వ–యోవృద్ధుడు పాల్గొని జెండా ఆవిష్కరించటం అక్కడ పలువురుని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆ వయోవృద్ధుడు నాకు ఈ మహత్తర అవకాశాన్ని కల్పించిన ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు.

# దుగ్గిరాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ప్రైవేటు ,ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగరవేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో చైర్మన్ ఝాన్సీరాణి జాతీయ జెండాను ఎగరవేశారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయాల్లోను బాలికల, బాలుర పాఠశాలలోనూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ జబీన్, జాతీయ పతాకాన్ని ఎగరవేశారు .తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఐ. సునీత జాతీయ జెండాను ఎగరవేశారు .మహాత్మ గాంధీ ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి టెంకాయలు కొట్టారు. తదుపరి జాతీయ గీతాలను ఆలపించారు. విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు .దుగ్గిరాల పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు .అంబేద్కర్ ,గాంధీ చిత్రపటాలకు. పూల మాలలు వేసి టెంకాయలను కొట్టి నివాళులర్పించారు. అనంతరం




గ్రామ పెద్దలు, పార్టీ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు .దుగ్గిరాల రైలుపేట బోసు బొమ్మ సెంటర్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్ర బోస్ చిత్రపటానికి బుస ప్రసాద్ . పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కేసంనేని శ్రీ అనిత ,మార్కెట్ కమిటీ కార్యదర్శి జేవి .సుబ్బారావు, గూడూరు వెంకటరావు, వైస్ ఎంపీపీ మరీదు రాము ,డైరెక్టర్లు పాల్గొన్నారు .మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు ,గూడూరు వెంకటరావు, వల్లూరు నరసింహారావు



పాల్గొన్నారు .పంచాయతీ కార్యాలయంలో బి ఖుషి. భాయ్ , పంచాయతీ సెక్రటరీ కె .వివేకానంద., వార్డు మెంబర్లు తో పాటు పటాన్ జున్ను ఖాన్, కొంగర జోగేంద్ర ప్రసాద్ ,నక్క చిరంజీవి, గద్దె వాసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. దుగ్గిరాల సూపర్ మార్కెట్ సెంటర్ లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో 79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పార్టీ అధ్యక్షులు. ఆ డప వెంకటరావు, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కొంగర జోగేంద్ర ప్రసాద్, చెన్నం కిషోర్ ,శ్యాంప్రసాద్, టి .శ్రీధర్, మోహన్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:**

గుంటూరు శ్రీనగర్ లో తూర్పు బీజేపీ 9వ మండలం అధ్యక్షుడు 51 వార్డులో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తంగా లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారందరిని స్మరించుకుంటూ మనందరం ఈ రోజు జాతీయ జెండా ఎగురవేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ కత్తి సరోజినీ, జిల్లా ఈసీ మెంబర్స్ రామచంద్ర రావు,దుర్గాప్రసాద్, లాయర్ సాయిబాబా , కిషోర్, నవీన్,వినయ్, చంద్రశేఖర్, తేజ, జానకిరామ్, నాగార్జున, రామకృష్ణ, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయం ముందు మహిళ ఆత్మహత్యాయత్నం

**గుంటూరు మేజర్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ కార్యాలయం ముందు ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే నజీర్ భూ మహిళలతో వీడియో కాల్ చేసినట్లు దుష్ప్రచారం జరిగిందని అయితే దానిని తానే క్రియేట్ చేసినట్లు చూపిస్తూ మానసిక శోభకు గురి చేస్తున్నట్లు ఆమె తెలిపిందని పలువురు అంటున్నారు. దీంతో స్థానికులు హుటాహుటిన వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని జన్మదిన వేడుకలు

**తెనాలి, మేజర్ న్యూస్ :**

మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భ ఆయన కేక్ కట్ చేసి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు కోలాహలం మధ్య జన్మదినం జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. పలువురు మాజీ ఎమ్మెల్యే శివకుమార్ ను పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.